# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | శుక్రవారం, డిసెంబరు 26, 2025 | సంపుటి:11 | సంచిక : 247 | పేజీలు: 4 | వెల : రూ.5




సంక్రాంతికి ఆరు ప్రత్యేక సర్వీసులు ప్రకటించిన రైల్వే

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం, 9 మంది మృతి..

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

టైర్ పేలి కార్లను ఢీకొట్టిన బస్సు..

9 మంది మృతి, పలువురికి గాయాలు..




2లో



## కర్ణాటకలో ఘోర ప్రమాదం. 17 మంది సజీవ దహనం

కర్ణాటకలో ఘోర ప్రమాదం

ప్రైవేటు ట్రావెల్ బస్సును ఢీకొట్టిన లారీ

17 మంది ప్రయాణికులు సజీవ దహనం

# పాక హన్మంతు ఎన్‌కౌంటర్

నేలకొరిగిన మావోయిస్టు కీలక నేత

ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా అడవుల్లో భీకర ఎదురుకాల్పులు

హన్మంతు సహా నలుగురి మృతి ఆయనపై రూ.1.1 కోట్ల రివార్డు

స్వస్థలం చండూరు మండలం పుల్లెంల

నల్లగొండ: ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా అడవుల్లో బుధవారం చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో నల్లగొండ జిల్లాకు చెందిన మావోయిస్టు సీనియర్ నేత, కేంద్ర కమిటీ సభ్యుడు హన్మంతు అలియాస్ గణేశ్ ఉయికే(69) మృతిచెందారు. కంధమల్–గంజామ్ జిల్లాల సరిహద్దు చకపాడా సమీపంలోని రంభా ఫారెస్ట్ రేంజ్ పరిధిలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో హన్మంతుతోపాటు మరో ముగ్గురు మావోయిస్టులు కూడా ప్రాణాలు కోల్పోయారు.




2లో



# ఏపీ వ్యవసాయానికి చేయూతనివ్వండి

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- విభజన హామీ మేరకు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతి
- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సహకరించాలన్న సీఎం
- సూక్ష్మ సేద్యం విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించాలని డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అమరావతి పర్యటనలో భాగంగా తనను కలిసిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని చంద్రబాబు బలంగా కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. పంచ



# మళ్లీ గెలుస్తానని శపథాలా?

- కొడంగల్‌లో ఓడినప్పుడు చేసిన రాజకీయ సన్యాసం ఏమైంది?
- చిల్లర మాటలు మానుకో
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

సిద్దిపేట జోన్: 'వయసులో నీకు తండ్రి లాంటి వారైన కేసీఆర్‌పై మాట్లాడిన మాటలు ఏమిటి? టైమ్ వస్తది బిడ్డా! నీవేదో వీర్ర వీగుతు న్నావు, అహంకారంతో మాట్లాడుతున్నావు. ఇప్పటి కైనా చిల్లర మాటలు మానుకో' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి అనాథ పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టక, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వడం చేతకాక దుర్భాషలాడటం తగునా అని ప్రశ్నించారు. అలాంటి రేవంత్‌రెడ్డిని కొరడా దెబ్బలు కొట్టినా తక్కువేనంటూ మండిపడ్డారు.

2లో

# ఏపీ హైకోర్టులో టీటీడీకి భారీ ఊరట

స్వర హొటల్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో పిల్

స్వర హొటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్న పిటిషనర్

భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమన్న ఉన్నత న్యాయస్థానం

పిల్ ను కొట్టేసిన హైకోర్టు



# క్రిస్మస్ వేడుకలలో వైఎస్ జగన్

- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పులివెందుల: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లా పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడికి హాజరైన వారిని ఆప్యాయంగా, చిరునవ్వుతో పలకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలలో వైఎస్ జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



2లో

# కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు!

- కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు
- కాళేశ్వరం దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం
- సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష కరెక్ట్ కాదు

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. నేటితో ముగియనున్న ప్రభాకర్ రావు విచారణ!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ్టితో ముగియనున్న ప్రభాకర్ రావు విచారణ
- సుప్రీంకోర్టు ఆదేశాలతో రెండు వారాల పాటు ప్రభాకర్ రావును విచారిస్తున్న సిట్
- ప్రభాకర్ రావు నుంచి కీలక సమాచారం రాబట్టిన సిట్
- రాజకీయ నేతల పాత్రపై ఆధారాలు సేకరించిన సిట్

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం, 9 మంది మృతి..

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కడలూరు జిల్లా తిట్టకుడి సమీపంలోని తిరుచి చెన్నై జాతీయ రహదారిలో ఈ ప్రమాదం జరిగింది. తిరుచిరాపల్లి నుంచి చెన్నైకి వెళ్తున్న తమిళనాడు ప్రభుత్వ ఆర్టీసీ బస్సు ముందు టైర్లు పంచర్ అవ్వడంతో అదుపుతప్పి, అవతల వైపు జాతీయ రహదారిపై వస్తున్న రెండు కార్లపైకి దూసుకు వెళ్ళింది. అత్యంత వేగంగా రెండు కార్లును ఢీకొట్టింది. కార్‌లలో ప్రయాణిస్తున్న 9 మంది మృతి చెందారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు గాయాలు కావడంతో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించారు. పోలీసులు కారులో చిక్కుకుపోయిన వారిని బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంతో చెన్నై తిరుచి జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అత్యంత వేగంగా వెళుతున్న బస్సు టైరు పంచర్ అవ్వడంతో డివైడర్ ఢీ కొట్టి అవతల వైపు రోడ్డులో వస్తున్న కారులను ఢీ కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# ఏపీ వ్యవసాయానికి చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

సూత్రాల ప్రణాళికతో వ్యవసాయంలో 10.70 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ రంగం బలోపేతానికి సీఎం చంద్రబాబు పలు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. పీఎం కృషి సిచాయి యోజన కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలని కోరారు. రూ.200 కోట్ల అంచనాతో కొబ్బరి పార్క్, అత్యాధునిక ఆక్వా ల్యాబ్, రాష్ట్రంలో మామిడి రైతుల కోసం ప్రత్యేకంగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఏపీని సహజ సాగుకు 'జాతీయ వనరుల రాష్ట్రం'గా ప్రకటించాలని, రాబోయే ఐదేళ్లలో 20,000 అదనపు సహజ సాగు క్లస్టర్లను మంజూరు చేయాలని కోరారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు, ఆహార శుద్ధి ఇంక్యుబేషన్ సెంటర్లు, పొగాకు సేకరణకు ఆర్థిక సాయం వంటి అనేక అంశాలను వినతిపత్రంలో పొందుపరిచారు.

# పాక హన్మంతు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

హన్మంతు స్వస్థలం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం. ఆయనపై రూ.1.1 కోట్ల రివార్డు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పాక పాపమ్మ-చంద్రయ్య దంపతులకు 1961లో హన్మంతు జన్మించారు. ఆయనకు ముగ్గురు చెల్లెండ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో పుల్లెంలలో ఆయన పుట్టిన ఇల్లు పడావు పడింది. ఆయన ఒక సోదరుడు నల్లగొండలో నివాసం ఉంటుండగా సోదరీమణులు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. హన్మంతు నల్లగొండలోని నాగార్జున డిగ్రీ కాలేజీలో డిగ్రీ బీఎస్సీ కోర్సు చదివారు. డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉండగానే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. 1982లో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) అధ్యక్షుడిగా పనిచేశారు. అదే సమయంలో కాలేజీలో ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నేతలతో జరిగిన విద్యార్థి సంఘాల గొడవల్లో హన్మంతు కీలక పాత్ర వహించినట్లు తెలిసింది. ఈ క్రమంలో 1980లో నల్లగొండలో జరిగిన ఏబీవీపీ నేత ఏచూరి శ్రీనివాస హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. అప్పటినుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయి అప్పటి పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరి వెనుదిరిగి చూడలేదు. మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా, రాష్ట్ర స్థాయి నేతగా పేరొందారు. నాలుగున్నర దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఎన్నో ప్రధాన ఘట్టాల్లో కీలక పాత్ర పోషించారు.

# క్రిస్మస్ వేడుకలలో వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం వైఎస్ జగన్ ఇక్కడికి విచ్చేసిన బంధువర్గానికి, స్నేహితులు, ఆప్తులు, అభిమానులకు క్రిస్మస్ పర్వదినం, ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఏటా క్రిస్మస్ పర్వదినం రోజున నా సొంత గడ్డపై కుటుంబ సభ్యులు, బంధుగణం, స్నేహితులతో కలిసి పండుగలో పాల్గొనడం మనసుకు ఆనందాన్ని ఇచ్చింది. మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దేవుని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు. అనంతరం వైఎస్ జగన్ తన మాతృమూర్తి వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పారిశ్రామికవేత్త వైఎస్ ప్రకాష్ రెడ్డి, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, చర్చి ఫాదర్లు రెవరెండ్ డాక్టర్ థామస్ ప్రసాదరావుబాబు, నరేష్ బాబు, మృత్యుంజయరావులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. 2026 నూతన సంవత్సర చర్చి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చిలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆకేపాటి అమరనాథరెడ్డి, డాక్టర్ సుధ, మాజీ మంత్రి అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ మేయర్ సురేష్, కడప మేయర్ పాకా సురేష్, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి, వైఎస్ జోసఫ్‌రెడ్డి పాల్గొన్నారు.



# కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు!



కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. ఈరోజు మీడియా చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ పలు విషయాలపై స్పందించారు. 'కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష కరెక్ట్ కాదు. మనం మాట్లాడే భాష ఎదుటి వ్యక్తులను కించపరిచే విధంగా ఉండకూడదు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.

'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

# కర్ణాటకలో ఘోర ప్రమాదం. 17 మంది సజీవ దహనం

క్రిస్మస్ పండగ వేళ కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగినట్టుగానే కర్ణాటకలో కూడా పెను విషాదం చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సును లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు చుట్టుముట్టేశాయి. దీంతో 17 మంది ప్రయాణికులు సజీదహనం అయినట్లుగా తెలుస్తోంది. గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ ఘోరం జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలి చేరుకుని మంటలను అదుపుచేశారు. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. పండగ వేళ ఘోర ప్రమాదం జరగడంతో బంధువులు, కుటుంబ సభ్యులు పెను విషాదంలో మునిగిపోయారు. బస్సులో మొత్తం 32 మంది ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. 9 మంది క్షేమంగా బయటపడినట్లు సమాచారం. హిరియూర్‌లో గొర్లట్టు దగ్గర ట్రక్కు-బస్సు ఢీకొన్నాయి. ఢీకొట్టగానే బస్సు-లారీలో మంటలు చెలరేగాయి. రెండు కూడా మంటల్లో కాలిపోయాయి. బస్సు గోకర్ణ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులంతా గోకర్ణకు చెందిన వారిగా వార్తలు వినిపిస్తున్నాయి.



# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నేటితో ముగియనున్న ప్రభాకర్ రావు విచారణ!

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ఇవాళ్టితో ముగియనుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో రెండు వారాల పాటు ప్రభాకర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బృందం విచారిస్తోంది. డిసెంబర్ 26వ తేదీన ప్రభాకర్ రావును విడిచి పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండో వారం విచారణలో ప్రభాకర్ రావు నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టింది. మొదట విచారణకు సహకరించని ప్రభాకర్ రావు.. పూర్తి ఆధారాలు ముందు ఉంచడంతో కొన్నిటికి సమాధానాలు చెప్పినట్టు సమాచారం. ప్రభాకర్ రావు తన పై అధికారుల పేర్లు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఫోన్ టాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులంతా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే నెంబర్లను టాపింగ్ చేశామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ట్యాపింగ్ చేసిన సమాచారం ప్రభాకర్ రావు పై వారికి ఏ విధంగా చేరవేశాడని దానిపైనే సిట్ దర్యాప్తు చేస్తోంది. టాపింగ్ కేసులో ఒక పెన్ డ్రైవ్ కీలక ఆధారంగా మారింది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన టైంలో పెన్ డ్రైవ్లో టాపింగ్ వివరాలు స్టోర్ చేశారట. రెండు వారాల విచారణకు సంబంధించిన రిపోర్ట్ ను సుప్రీంకోర్టుకు అందించనున్న సిట్ బృందం. జనవరి 16న ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్తో పాటు ఫోన్ టాపింగ్ కేసులో సుప్రీంకోర్టు విచారణ జరపనుంది. ఇక రేపటి నుంచి సిట్ ఏం చేయబోతుందనేదే ఉత్కంఠగా మారింది. ఫోన్ టాపింగ్లో రాజకీయ నాయకుల పాత్రపై సిట్ బృందం ఆధారాలు సేకరించింది.

# ఏపీ హైకోర్టులో టీటీడీకి భారీ ఊరట

తిరుపతి మండలం పేరూరు గ్రామ పరిధిలో టీటీడీకి చెందిన భూమిని పరస్పర భూమార్పిడి విధానంలో పర్యాటక శాఖకు కేటాయించి, అనంతరం దానిని ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన 'స్వర' హోటల్ నిర్మాణానికి ఇచ్చిన వ్యవహారంలో హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ మేరకు దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది. టీటీడీ - పర్యాటక శాఖ మధ్య జరిగిన భూమార్పిడిని రద్దు చేయాలని, స్వర హోటల్స్‌కు భూమి కేటాయింపుపై జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ తిరు క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ టీటీడీ నుంచి పర్యాటక శాఖ తీసుకున్న భూమిలో స్వర్ణ హోటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, భక్తుల కోసం చేపట్టాల్సిన ప్రాజెక్ట్‌ను టీటీడీ వేరే ప్రాంతానికి మార్చిందన్న కారణంతో మాత్రమే భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమని స్పష్టం చేస్తూ పిల్‌ను తోసిపుచ్చింది. దీంతో టీటీడీకి హైకోర్టులో భారీ ఊరట లభించినట్లయింది.





# మళ్లీ గెలుస్తానని శపథాలా?

(మొదటి పేజీ తరువాయి)

గురువారం క్రిస్మస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్‌ను హరీశ్‌రావు సందర్శించారు. వారి యో గక్షేమాలు అరా తీసి పిల్లలతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'మాట లు సీఎంకే కాదు.. మాకూ వస్తాయి. తెలంగాణకు జరుగుతున్న నీటి అన్యాయం, కాంగ్రెస్ ఎన్నికల హామీల గురించి కేసీఆర్ మాట్లాడితే సీఎం స్థాయి మరచి రేవంత్‌రెడ్డి బూతులు మాట్లాడటం ఏమిటి? మళ్లీ గెలుస్తా, టూ థర్డ్స్ మెజారిటీతో గెలుస్తా అని శపథాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి.. కొడంగల్ ఎన్నికల్లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చేసిన శపథం ఏమైంది? రేవంత్‌రెడ్డికి మాటతప్పడం, పార్టీలు మారడం, పదవులు కొనుక్కోవడం, చిల్లర మాటలు మాట్లాడటం బాగా అలవాటే' అంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. ఫార్మాసిటీని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని కేసీఆర్ అడగడం తప్పా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. గతంలో ఫార్మాసిటీ భూములు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్.. ప్రస్తుతం చేస్తున్న పని ఏమిటని నిలదీశారు. కేసీఆర్ ఆలోచన మేరకు ఫార్మాసిటీని ఏర్పాటు చేయకుంటే రైతులకు భూములు తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా కాస్మెటిక్ చార్జీలు, మెస్ చార్జీలు అందక అనాథ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, సీఎం ఇప్పటికైనా బిల్లులు విడుదల చేయాలన్నారు.

## బైండోవర్‌ను ఉల్లంఘించిన రౌడీషీటర్ అరెస్ట్



బాలానగర్, డిసెంబర్ 24 (నవతరం): బైండోవర్ షరతులను ఉల్లంఘించిన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుమోసిన రౌడీషీటర్ తెల్పిటియా అర్జున్ సింగ్ అలియాస్ జోగి (24)ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజి స్ట్రేట్ కమ్ డీసీపీ బాలానగర్ సురేష్ కుమార్ రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్న బాలానగర్ డీసీపీ చర్యలను సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి అభినందించారు. బాలానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్‌లోని సిక్కు బస్తీ నివాసి, ఫ్యాబ్రికేషన్ వర్కర్ అయిన అర్జున్ సింగ్‌పై పలు నేరారోపణలు ఉన్నాయి. అతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను, ఈ ఏడాది జూలై 7, 2025న ఒక సంవత్సరం కాలానికి ఎంసీ నంబర్. 42బై2025 ప్రకారం అతనికి బైండోవర్ విధించారు. అయితే, బైండోవర్ అమలులోకి వచ్చిన రోజునే అర్జున్ సింగ్ మళ్లీ నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా ప్రయత్నం కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ చర్య అతని బాండ్ షరతులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా పరిగణించిన బాలానగర్ పోలీసులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ సురేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉల్లంఘన తీవ్రత దృష్ట్యా, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బుధవారం, డిసెంబర్ 24, 2025న సంచలన నిర్ణయం తీసుకున్నారు. అర్జున్ సింగ్‌ను మిగిలిన బాండ్ఓవర్ కాలం అంటే జూలై 6, 2026 వరకు రిమాండ్‌కు తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కఠిన చర్యలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, డీసీపీ సురేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, "రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. బాండ్ఓవర్ అయిన నేరస్థులు ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపించబడదు" అని గట్టిగా హెచ్చరించారు.


# కేశప్ప గూడెం సర్పంచ్ క్రిస్మస్ వేడుకలు ఆనందం





నవతరం,అశ్వారావుపేట : క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేశప్ప గూడెం సర్పంచ్ సోడెం. భారతి వారి భర్త రాంబాబు, ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు కేశప్ప గూడెం,రాజానగరం, భీముని గూడెం చర్చిల పాస్టర్లు శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. అలాగే ఆయా చర్చిలలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ల పరిపాలనలో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు ఏమేమి పనులు చేశారు, అరే అంశాలపై ఆరా తీస్తూ ఇకనుంచి రానున్న మిగతా పాలకవర్గ హామీ మేరకు ప్రభుత్వం నుండి వచ్చే నిధులను ఎలా గ్రామాలను అభివృద్ధి చేయాలి అనే అంశాల మీద దృష్టి సారిస్తూ,, తాము చేయబోయే ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు న్యాయం చేకూర్చాలని ఆశించారు. అందుకు గ్రామాలు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. కుల మత భేద వర్గాలతో సంబంధం లేకుండా అందరినీ ఆస్వాదిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ప్రజా అవసర,క్షేమం కొరకు మాత్రమే మేము పదవులపై పోరాడమని కూడా తెలిపారు. అందుకు అనుగుణంగా వివిధ చర్చల పాస్టర్లు వారికి ఆహ్వానం పలికి పేదవాళ్లకు మాత్రమే పట్టం కట్టి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. అది ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. వారు గడిచిన స్పెషల్ ఆఫీసర్ల దండగాలను వారి అక్రమాలను పట్ట బయలు చేసి పేద బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జరిగిన పంచాయతీ సెక్రటరీల కుంభకోణాలను సైతం బయటికి తీస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు మరియు సెక్రటరీలు చేసిన కుంభకోణాల వివరాలు తెలుపుతూ వాటన్నిటిని ఎండగడతామని చెప్పారు. నిండు నూరేళ్ల ఆయుష్తో పాటు ఐదు సంవత్సరాల పాలనలో ప్రజా ప్రతినిధులుగా తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తోడ్పడుతామని తెలియజేశారు. చిన్న పల్లెలు చిన్న గ్రామాలు, గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో నడిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాగుతుందని గుచ్చి గుచ్చి మరీ తెలియజేశారు. ఇందులో భాగంగా పంచాయతీ వార్డు మెంబర్లు, చర్చి పాస్టర్లు, ప్రజానీకం పాల్గొనీ వారి మాటలను ప్రశంసించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యమని వారు ముందుకు సాగారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అటల్ బిహారీ.. కలల బెహారి!



ఆయన..
భారతీయ రాజకీయాల్లో
సిసలైన సదాచారి..
జీవితంలో నిజమైన
ఘోటక బ్రహ్మచారి..
కలల విహారి..
కవితల బెహారి..
విధి నిర్వహణలో
కర్మచారి..
పేరు అటల్ బిహారి..!

బిజెపికి వీరసిపాయి
ఈ వాజపేయి..
నిష్కల్మష చిరునగవుల
చిన్న పాపాయి..
చేయి కలిపె
లాల్ కిషన్
కమలం అందలమే మిషన్..
రెండు చేతులూ కలిసి
రెండు సీట్ల పార్టీకి
తెచ్చాయి పవర్
అంతదనుక ఎదురేలేని
కాంగిరేసుకు ఓటమి ఫీవర్
వీడిపోని ఫియర్..!

అయిదేళ్లు అధికారంలో సాగిన
తొలి కాంగ్రెసేతర ప్రధాని
బహువిధ నిర్ణయాల అవధాని
అవినీతి అక్రమాల
రాజకీయ
బురద గుంటలో
వాడిపోని స్వర్ణ"కమలం"..
తన చతురతతో ఎన్నో సమస్యలను తీర్చిన
జాదూమలాం..
అభిమానానికి గులాం..
అందుకే జాతి మొత్తం పార్టీలకు అతీతంగా
ఆ మనిషికి
చేయెత్తి చేస్తుంది సలాం..!

వాజపేయి గుణం అపరంజి
దేశానికి ఆయన
ఇచ్చిన నజరానా
స్వర్ణచతుర్భుజి...
ఇంత పెద్ద దేశాన్ని ఏకత్రాటిపై
నడిపిస్తున్న
మహా పథాంభుజి..
అటల్ కలల తోటలో
విరబూసిన జాజి..!

నాటికి నేటికి ఏనాటికి
చెరగని కీర్తి వాజపేయి..
నీ జయంతి రోజున
మా వందనాలు అందుకోవోయి..
నువ్వు చూపిన దారిలో
మేము సాగుతాము
కలిపి చేయి చేయి..!

**అటల్ బిహారీ వాజపేయి**
**జయంతి..25.12.1924..**
**సందర్భంగా ప్రణామాలు అర్పిస్తూ..**
**సురేష్ కుమార్ ఎలిశెట్టి**
**9948546286**
**7995666286**

# యేసు బోధనలు మనలో చిరస్థాయిగా ఉంటాయి

## అల్లేలూయ... అంటూ పలకరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, నవతరం: క్రిస్మస్ పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని పలు చర్చి పాస్టర్ల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్బంగా పాస్టర్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఉద్దేశించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్పొరేటర్ ముందుగా క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏసు ప్రభువు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. సమాజానికి సంబంధించి ఆయన బోధనలు, ఆశయాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని, తోటివారిని ప్రేమించడం మనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడం అవసరమైన చోట్ల త్యాగాలకు సిద్ధం కావడం ఇలా బైబిల్ లో అంశాలన్నీ మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని తెలిపారు. మనిషి ప్రతి మాటలో మానవత్వం, ప్రేమ ఉండాలని ప్రతి పనిలో సాయం చేసే గుణం ఉండాలని అన్నారు. మనందరం సమాజంలో అన్ని మతాలను గౌరవిస్తూ.. అన్ని మతాల మధ్య సమతుల్యత పాటిస్తూ మందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్, పాస్టర్ అంస్ట్రాంగ్, పాస్టర్ జ్యోతి ప్రకాష్, పాస్టర్ పాల్, పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ మోషే, పాస్టర్ ప్రభుదాసు, పాస్టర్ మోహన్, శేరిలింగంపల్లి డెవలప్మెంట్ ప్రెసిడెంట్ గద్దం రవి యాదవ్, వార్డు మెంబెర్ శ్రీకళ, మహిళలు భాగ్యలక్ష్మి, జయ, కుమారి, లక్ష్మి, కళ్యాణి, రమేష్, సుధాకర్, సందీప్, ప్రవీణ్, వినయ్ ఆయా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ పుట్టిన రోజు సందర్భంగా జగద్గిరిగుట్ట లోని వారి నివాసంలో నిర్వహించిన వేడుకలకు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్పొరేటర్ జగన్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వార్డ్ మెంబర్ ఇందిరాగౌడ్ పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడంతో కండువా కప్పిన ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, దుండిగల్ మాజీ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి, నవతరం: మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా గురువారం నాడు గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో విజయలక్ష్మి, రమ్య లు జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు చీదర్ల బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణభవన్‌కు

## భారీ ర్యాలీ

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

### తరలిరావాలని అనిల్ రెడ్డి పిలుపు

కూకట్‌పల్లి: నవతరం: కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో భారీ చేరికల కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లేందుకు నేడు ఉదయం 9 గంటలకు మహంకాళి నగర్‌లోని అనిల్ రెడ్డి కార్యాలయం వద్దకు కార్యకర్తలు చేరుకోవాలని నాయకుడు అనిల్ రెడ్డి కోరారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి తెలంగాణ భవన్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## సాయి ని దర్శించుకున్న భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్

భద్రాచలం, నవతరం: జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి గురువారం నాడు భద్రాచలం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పూణెం కృష్ణ దంపతులు విచ్చేశారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు వారికి స్వాగతం పలికి ఆలయం మర్యాదలతో లోనికి తీసుకువెళ్లారు. అనంతరం గోత్రనామాలతో అర్చకులు శ్రీరామ్ శర్మ వారి పేరున అష్టోత్తర నా మార్చన జరిపి తీర్థప్రసాదాలు అందించారు. వారిని శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





**స్వగ్రామం కొండారెడ్డిపల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లెపాకుల వెంకటయ్య, వార్డ్ సభ్యులు, గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి అభినందనలు తెలిపానని తన ఫేస్బుక్ ఖాతాలో ఫోటోలు పంచుకున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. - (నవతరం, హైదరాబాద్)**

Owned and Published by Sirigiri Varadaraju, Printed at: Shesha Sai Enterprises, Plot No. 98/1, CIE, Phase 2, Gandhinagar, Hyderabad - 37, Telangana State, India, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com

# నీ శపథాలే నీ పాలిట శాపాలుగా మారనున్నాయి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గౌడ్




కుత్బుల్లాపూర్, నవతరం: నూతన సర్పంచులతో పరిచయ కార్యక్రమంలో భాగంగా కొడంగల్ వేదికగా నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై, నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ సీఎం భాషా తీరుపై మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్ఎల్బిసి, రంగారెడ్డి, కల్వకుర్తి, కొడంగల్ ప్రాజెక్టులపై కేసీఆర్ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడే రేవంత్ రెడ్డి, ఎస్ఎల్బీసీ పనులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80 టు 90 పర్సెంట్ పనులు పూర్తయ్యాయనే దానిపై నోరు మెదపవెందుకు, గత రెండేళ్ల మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎన్ని నిధులు ఇచ్చారో, ఎంత శాతం పనులు పూర్తయ్యాయో కొడంగల్ ప్రజలకు చెప్పాలి. మర్యాద ఉండదని మాట్లాడతలేము అంటున్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మల్లన్నసాగర్ లో ఉరివేసుకొని చచ్చిపోతావ్ అనడం, బ్రోకర్లనడం, పదే పదే ప్రసంగంలో నీ అమ్మ అని అనడం, నల్లికుట్లోడు అనడం ఇదేనా నీ మర్యాద, ఇదేనా నీ భాష. నీ మర్యాద, నీ భాషకు తెలంగాణ ప్రజలు ఇలాంటి వ్యక్తా మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన నీకు పాలనలో ఎంత పట్టు ఉందో గత రెండువేల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూస్తేనే తెలుస్తుంది. నీ దొంగ ముచ్చట్లు, కల్లబొల్లి మాటలు నమ్మలేని కొడంగల్ ప్రజలు ఎమ్మెల్యేగా ఒడిగొట్టింది నిజం కదా....? నేడు కొడంగల్ ప్రజలపై ఎంతో ప్రేమ ఉన్నట్లు ఆడుతున్న నాటకాలను ప్రజల గమనిస్తున్నారు. రియల్ ఎస్టేట్ అనేది ఆదాయాన్ని పెంచుతుంది, తెలంగాణ అభివృద్ధిని పెంచుతుంది అని చెప్పే నీకు తెలంగాణలో గత రెండేళ్ల కాలంలో భూముల రేట్లు ఏ విధంగా పడిపోయాయో తెలీదా...? భూములు కొనే నాథుడే లేడు...! గత రెండేళ్ల కాలంలో పడిపోయిన భూముల రేట్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు తద్వారా ఆత్మహత్యలకు పాల్పడిన రియల్టర్లు కనిపించడం లేదా...? కొడంగల్ ప్రజలు బయటకు వెళ్లి చదువుకోవడం కాదు, బయటి వాళ్ళే కొడంగల్ కు వచ్చి చదువుకునేలా 250 ఎకరాల్లో ఎడ్యుకేషనల్ హబ్ ను తయారు చేస్తున్నామని చెప్పే నీకు.... ఉపాధి లేక, రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజలు వలసల బాట పడుతుంది కనబడటం లేదా...? 2029 ఎన్నికల్లో 2 బై 3 మెజారిటీ కాదు నువ్వొక్కడివి గెలుస్తావో, లేదో చూసుకో...? ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నీకు, నీ పార్టీకి కర్రుకాచి వాత పెట్టడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారు. కెసిఆర్ కుటుంబం కాల కూట విషం కాదు, తెలంగాణ ప్రజలకు సంజీవని. కాంగ్రెస్ పార్టీ నయవంచన చేస్తూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల పట్ల కాలకూట విషంగా ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడింది. నేనుంతవరకు బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి రానివ్వను అని చెప్పే రేవంత్ రెడ్డి.... వచ్చే ఎన్నికల్లో మీ కాంగ్రెస్ పార్టీని బొందపెట్టైనా తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు తిరిగి ప్రజలు పట్టం కడతారు. అసెంబ్లీ వేదికగా ఏ అంశం పైన నైనా, ఏ శాఖపై నైనా మాట్లాడేందుకు ఈ సందేహాలను నివృత్తి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది, అసెంబ్లీ సమావేశాలు మూడు రోజులే ఎందుకు...? పది రోజులు పెట్టు....? చర్చించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది. నీ శపథాలే నీ పాలిట శాపాలుగా మారనున్నాయి. కొడంగల్ వేదికగా నీ పతనం ప్రారంభమైంది. విజ్ఞులైన, అమాయక తెలంగాణ ప్రజలు 2023 ఎన్నికల్లో మీ కల్లబొల్లి మాటలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టినా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. పోరంబోకు మాటలు సంతలో మాట్లాడుకో అని అనే నువ్వా మాట్లాడేది భాష గురించి. నువ్వు మాట్లాడే భాష ఎట్లాంటిదో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన భాషనా ఇది. తెలంగాణలో ప్రతిపక్షం లేదని చింతగా ఉన్న నీకు 2028 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చి నీకు గట్టి బుద్ధి చెప్పి నీ చింతను తీరుస్తాం అన్నారు.

# పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ క్షేత్రస్థాయిలో ప్రచారం

### నూతన సంవత్సరానికి ముందే
### ' దువ్వాడ ' ఆధ్వర్యంలో క్యాలెండర్.. స్వీట్స్ బాక్సులు పంపిణీ
### పలాస రూరల్ మండలంలో పలు గ్రామాలలో
### పలాస జిల్లా సాధన కమిటీ బృందానికి విశేష ఆదరణ

( పలాస రూరల్) : జిల్లా కేంద్రంగా పలాసను ప్రభుత్వం ప్రకటించాలంటూ ప్రముఖ న్యాయవాది, సామాజిక వేత్త దువ్వాడ శ్రీధర్ ( బాబా) నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి క్షేత్రస్థాయిలో కూడా విశేష ఆదరణ లభిస్తుంది. బుధవారం పలాస రూరల్ మండలం కేదారిపురం, ఈదురపల్లి, గోదారి పేట, చినంచల, రాజగోపాలపురం, అల్లుకోల, కంబిరిగాం, నారాయణపురం, బ్రాహ్మణ తర్ల, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ.. నూతన సంవత్సర క్యాలెండర్.. స్వీట్ బాక్స్ చొప్పున ఇంటింటా పలాస జిల్లా సాధన కమిటీ బృందం చే ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పలాస జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించే వరకు తాము సంపూర్ణంగా మద్దతు తెలుపుతామని, అందుకు ఎటువంటి పోరాట ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామంటూ వివిధ గ్రామస్తులు సాధన కమిటీ బృందానికి అండగా నిలుస్తామంటూ హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా సుదీర్ఘ స్వప్నంగా ఉన్న పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని.. అందుకు ఈ కమిటీకి సారథ్యం వహిస్తున్న



దువ్వాడ శ్రీధర్ ( బాబా ) తో కలిసి ప్రయాణం చేయడానికి అన్నివేళలా అందుబాటులో ఉంటామని పలు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు, మహిళలు, యువత, వ్యవసాయ కూలీలు, రైతులు, విద్యార్థులు తగు రీతిలో హామీ ఇచ్చారు. 2026 నాటికి మరింత స్థాయిలో ఈ ఉద్యమ పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు దువ్వాడ శ్రీధర్ ( బాబా ) కార్యాచరణకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభించడం విశేషం.

# పతంగుల పండగకు చెరువులను సిద్ధం చేయాలి

### అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్
### పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలంటూ ఆదేశం

హైదరాబాద్, నవతరం: పతంగుల పండగ నాటికి చెరువులను సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకూ రాష్ట్ర ప్రభుత్వం పతంగుల పండగ నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఈ సారి హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల చెంత కూడా పతంగుల పండగను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బుధవారం హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువులను సందర్శించి పలు సూచనలు చేశారు. చెరువులలోకి నేరుగా మురుగు నీరు చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటుల ద్వారా శుద్ధి జలాలు వచ్చేలా ఏర్పాటు వెంటనే చేపట్టాలని సూచించారు. ఎస్ టీపీలను ఏర్పాటుచేసిన ప్రాంతంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఇందుకు చెరువు చెంత ఉన్న ప్రభుత్వ భూమిని వినియోగించుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధితో పాటు.. గ్రీనరీని పెంచాలని సూచించారు. ప్రతి చెరువును ఒక పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలన్నారు. వయసుమల్లిన వారు సేదదీరే విధంగా కూర్చునే వెసులుబాటుతో పాటు.. నీడ కల్పించాలని.. చిన్నారులు ఆడుకునేందుకు ప్లే ఏరియాలను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు.

### పతంగుల పండుగ ఏర్పాట్లలో భాగం కావాలి

పతంగుల పండుగ ఆహ్లాదకర వాతావరణంలో జరిగేందుకు జీహెచ్ ఎంసీ, పర్యాటకంతో పాటు.. వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పని చేయాల్సినవసరాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులకు సూచించారు. చెరువుల చెంత భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని.. తాగు నీటి వసతితో పాటు.. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చెరువులను సందర్శించేందుకు వచ్చిన వాహనదారులు ఇబ్బందులు పడకుండా సులభంగా వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్న పార్కింగ్ సౌకర్యాన్ని కమిషనర్ పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున.. అక్కడ దుమ్ము, దూళి ఎగరకుండా నీళ్లు చిలకరించాలన్నారు. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత రూపొందుతున్నందున చెరువుల్లో నీటిని నింపేందుకు ఎస్టీపీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. మూసీ నది ప్రక్షాళనను ప్రభుత్వం చేపడుతున్న వేళ.. చెరువుల మంచినీరు మూసీలో చేరేలా చూడాలన్నారు. ఇన్‌లెట్‌లు, ఔట్‌లెట్ల



నిర్మాణంతో పాటు.. పరిసర ప్రాంతాల నుంచి వర్షపు నీరు సులభంగా చెరువులోకి చేరేలా ఛానల్స్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.

### సంబురాలకు వేదికలౌతున్న చెరువులు

మురుగు నీటితో దుర్గంధబరిత వాతావరణంలో ఆక్రణలకు గురై చెరువు ఆనవాళ్లు కోల్పోయిన చెరువులను హైడ్రా అభివృద్ధి చేయడంతో సంబురాలకు వేదికలౌతున్నాయి. ఇటీవల బతుకమ్మ ఉత్సవాలకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట వేదికైతే.. నేడు సంక్రాంతి సంబరాలకు బతుకమ్మకుంటతో పాటు.. మాధాపూర్‌లోని తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, పాతబస్తీలోని బమ్ రుక్న్ ఉద్దౌలా వేదికలౌతున్నాయి. హైడ్రా మొదటి విడతగా చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణలో ఉప్పల్ లోని నల్లచెరువు, మాధాపూర్‌లోని సున్నం చెరువు ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది. పతంగుల పండుగకు చెరువులు వేదికలౌతుండడం పట్ల నగర ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలతో కనుమరుగౌతాయనుకున్న చెరువులు రూపురేఖలను మార్చుకుని విస్తరణకు నోచుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మొదటి విడత చేపట్టిన ఆరు చెరువులు హైడ్రా పనులు చేపట్టక ముందు 105 ఎకరాలుంటే.. ఇప్పుడు 180 ఎకరాలకు విస్తీర్ణం పెరిగాయన్నారు. నగరం నడిబొడ్డున 75 ఎకరాల ఆక్రమణలు తొలగించి చెరువులను అభివృద్ధి చేయడం సాధారణమైన విషయం కాదని పలువురు ప్రశంసించారు.

# మతసామరస్యానికి ప్రతీకగా దుండిగల్ 2బిహెచ్కె నిలవాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవతరం: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ 2 బిహెచ్కె సముదాయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించగా 2 బిహెచ్కె సముదాయంలో దేవాలయం, మసీద్ తో పాటుగా ప్రార్థన మందిరాలు, పార్కులకు స్థలాలను కేటాయించి అభివృద్ధి పరచాలని డబుల్ సముదాయాల వాసులు ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మతాల వారీగా ప్రార్థనా విధానంలో తేడా ఉన్నా దేవుడంతా ఒక్కటేనని ఇదే సర్వమత సారమని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా 2 బిహెచ్కె నిలవాలన్నారు. అందరూ ఐక్యతతో ఉండి 2 బిహెచ్కె సముదాయాల్లో సమస్యలు లేకుండా ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్, మసీదు కమిటి ప్రెసిడెంట్ అబ్దుల్ హఫీజ్, ప్రధాన కార్యదర్శి షేక్ అక్రమ్, కోశాధికారి అబ్దుల్ ఖాదర్, మెంబర్స్ మహమ్మద్ జిలాని, అబ్దుల్ రహీమ్, షేక్ ఫిరోజ్, అబ్దుల్ సలాం, మహమ్మద్ గౌస్, 2 బిహెచ్కె సముదాయ కమిటీ సభ్యులు, వినోద్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# అటల్ జీ విగ్రహానికి నివాళులర్పించిన తెలంగాణ గవర్నర్

హైదరాబాద్, నవతరం: తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని వాజ్‌పేయి పార్క్‌లో జరిగిన భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మాజీ ప్రధానమంత్రికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దార్శనిక నాయకత్వాన్ని, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతను, సుపరిపాలన మరియు జాతీయ అభివృద్ధికి ఆయన చేసిన శాశ్వతమైన సేవలను స్మరించుకున్నారు.

# రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించిన నరేంద్ర మోదీ



లక్నో, నవతరం: మాజీ ప్రధానమంత్రి 'భారతరత్న' అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు లక్నోలో 'రాష్ట్ర ప్రేరణ స్థల్'ను ప్రారంభించారు. దీనిని 'ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానమంత్రి' ప్రచారకర్త డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, అంత్యోదయ మార్గదర్శకుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్, సుపరిపాలనకు ప్రతిరూపమైన అటల్ జీ వారసత్వానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రజాదరణ పొందిన, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్ కూడా హాజరయ్యారు. ప్రధానమంత్రి స్ఫూర్తితో స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క ప్రస్తుత రూపం, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్, అటల్ జీ మార్గదర్శకత్వంలో ఏదో ఒకవిధంగా పాతుకుపోయింది, ఇది మనందరికీ కొత్త దిశను అందిస్తుంది. అందరు మహానుభావుల పవిత్ర జ్ఞాపకాలకు వందనాలు, ప్రధానమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.



# దుండిగల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### జయరాజ్, రంజిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

దుండిగల్, నవతరం: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చ్ గాగిల్లాపూర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని సీనియర్ నాయకులు జయరాజ్ కుటుంబసభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మరో కార్యక్రమంలో... బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో చర్చ్ గాగిల్లాపూర్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను బోధిస్తుంది

### ::: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: గాజులరామారం డివిజన్ మహదేవ పురం లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, సంఘ సభ్యులు పెంటయ్య, గిరి ప్రసాద్, నర్సింహా, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.